



బిట్ కళాశాలను పరిశీలన చేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు

కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి-హిందూపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హిందూపురం నియోజక వర్గంతో పాటు మడకశిర, పెనుకొండ నియోజక వర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ లు హిందూపురం రూరల్ మండల పరిధిలోని బిట్ ఇంజినీరింగ్ కళాశాలను బుధవారం పరిశీలన చేశారు. ఎన్ని గుదులు ఉన్నాయి.. గదులలో ఉన్న సౌకర్యాలు, ఇతర సదుపాయాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్, మండల సర్వేయర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

'ఆమె'దే నిర్ణయం..!



- ◆ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికం
- ◆ గెలుపోటములను నిర్ణయించనున్న మహిళలు
- ◆ ఆ ఓట్లపై అభ్యర్థుల గురి

ఉమ్మడి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సమరం మెల్లమెల్లగా ఊపందుకుంటోంది. అభ్యర్థుల ప్రకటన, ప్రచారాలు ఇలా ఒకదాని తర్వాత ఒకటి వేగంగా జరుగుతున్నాయి. అభ్యర్థులు ఓ వైపు ప్రచారాలు చేస్తూనే మరో వైపు ఓటర్లను ఎలా ప్రసన్నం చేసుకోవాలన్న దానిపై బేరీజు వేస్తున్నారు. ఎవరి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి..? వారిని ఎలా ప్రసన్నం చేసుకోవాలన్న పనిలో నిమగ్నం అయ్యారు. ఈ పరిస్థితిలో ఇప్పటి వరకు ఉన్న ఓటర్ల వివరాలను పరిశీలిస్తే చాలా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అభ్యర్థులు మహిళా ఓటర్ల మొప్ప పొందేలా ప్రచారంలో మార్పులు చేసుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఈ సారి అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చేది మహిళా ఓటర్లే కావడం విశేషం. ఇప్పటి వరకు ఉన్న ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎక్కువ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో సగానికి పైగా మహిళలు ఉడడంతో ఈ సారి 'ఆమె' నిర్ణయం గెలుపోటములను నిర్ణయించనుంది.

ప్రజాశక్తి-అనంతపురం

గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చాలా నియోజకవర్గాల్లో పురుష ఓటర్లే అధికంగా ఉండేవారు. కానీ ఈ సారి మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా కన్పిస్తోంది. ఓటుపై అధికారులు కల్పించిన ప్రచారాలు, అవగాహన కార్యక్రమాలతో పురుషులతో సమానంగా మహిళలు ఓటును నమోదు చేసుకున్నారు. సగానికి పైగా మహిళా ఓటర్లు ఉండడంతో వారు గెలుపోటములపై ప్రభావం చూపనున్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలిస్తే అనంతపురం జిల్లా పరిధిలో రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి, అనంతపురం అర్బన్, కళ్యాణదుర్గం, రాప్తాడు, శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ధర్మవరం నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ప్రత్యేకంగా మహిళలకు తాయిలాలు, కానుకలు ఇవ్వడం ద్వారా ఓట్లు పొందవచ్చనే ఆలోచనలో ప్రధాన పార్టీల నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా దాదాపు 55 రోజుల సమయం ఉండడంతో మహిళా ఓటర్లు అందరినీ కలిసి ఓటు అభ్యర్థించే విధంగా ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. ప్రచారంలో ఏ ఊరికి వెళ్లినా అభ్యర్థులు ముందుగా మహిళలను పలకరిస్తూ ఓటు అభ్యరిస్తున్నారు. తమను ఆదరిస్తే భవిష్యత్తులో మహిళలకు అన్ని విధాలా అండగా ఉంటామనే విధంగా హామీలను గుప్పిస్తున్నారు. ఎన్నికల సమీపించే కొద్ది మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పెద్ద ఎత్తునే తాయిలాలు అందించేలా అభ్యర్థులు ప్రణాళిలు తయారు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

మహిళలతో ప్రచారాలు

మహిళా ఓటర్లు అధికంగా ఉన్న గ్రామాలు, వార్డుల్లో అభ్యర్థులు మహిళల చేతనే ప్రచారం చేయించేందుకు సిద్ధం అవుతున్నారు. అభ్యర్థి భార్య, కూతురు ఇతర మహిళా కుటుంబ సభ్యులను ప్రచారంలోకి దింపుతున్నారు. ప్రచారంలో ఇళ్ల వద్దకు వెళ్లినప్పుడు పసుపు,కుంకుమ ఇచ్చి తన భర్త లేదా మా నాన్నను గెలిపించండి.. అంటూ మహిళలను ఓటు అభ్యర్థిస్తున్నారు. మహిళలు ఓటు వేస్తామని హామీని ఇస్తే కచ్చితంగా వేస్తారన్న నమ్మకం కూడా అభ్యర్థుల్లో కన్పిస్తోంది. దీంతో మహిళా ఓటర్లకు గాలం వేసి 'ఆమె' చేత గెలిపించుకోవాలని అభ్యర్థులు తపన పడుతున్నారు.



అనంతపురం జిల్లా ఓటర్లు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు
రాయదుర్గం	129090	131736
ఉరవకొండ	109905	112788
గుంతకల్లు	131304	135656
తాడిపత్రి	121499	122562
శింగనమల	122341	123257
అనంతపురం	136761	141679
కళ్యాణదుర్గం	113196	114236
రాప్తాడు	124081	124219
మొత్తం	988176	1006123

శ్రీ సత్యసాయి జిల్లా ఓటర్లు

నియోజకవర్గం	పురుషులు	మహిళా
హిందూపురం	1,23,974	1,22,471
మడకశిర	1,06,242	1,04,831
పెనుకొండ	1,17,310	1,16,369
ధర్మవరం	1,19,086	1,20,451
కదిరి	1,23,742	1,20,451
పుట్టపర్తి	1.04.092	1.05.970
మొత్తం	6,94,446	6,97,119

ఎన్నికల నిబంధనల అమలు తప్పనిసరి

ఆర్డీవో భాగ్యరేఖ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆర్డీవో భాగ్యరేఖ సూచించారు. పుట్టపర్తి డీఎస్పీ ఆర్.వాసుదేవన్‌తో కలిసి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో బుధవారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు వాహనాల అనుమతి కోసం సువిధ, ఎంకోర్న్ ఆన్‌లైన్ ద్వారా అనుమతి చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వ స్థలం, పబ్లిక్ స్థలాల్లో ఎటువంటి పార్టీ జెండాలు ఉండరాదన్నారు. పార్టీ ప్రచారాల్లో పిల్లలు, ఉద్యోగులు పాల్గొన రాదన్నారు. దేవాలయాలు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రచారాలు చేయరాదన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

23న జెఎన్‌టియు బడ్జెట్‌పై పాలక మండలి సమావేశం

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు 2024-25 బడ్జెట్‌పై ఈ నెల 23వ తేదీ ఉపకులపతి ఆచార్య జివిఆర్.శ్రీనివాసరావు అధ్యక్షతన పాలక మండలి సమావేశం నిర్వహిస్తున్నట్లు వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ బుధవారం తెలిపారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో భాగంగా ప్రధా నంగా ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై సమావేశం ఉంటుందన్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన ఏర్పాట్లను వర్శిటీ రిజిస్ట్రార్ కార్యాలయం, అకౌంట్స్ విభాగం నివేదికలను సిద్ధం చేస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.



ఉపకులపతి జివిఆర్.శ్రీనివాసరావు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

సమాజాభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి అభ్యున్నతికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 250 భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు వివిద పార్టీల నుండి కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలోకి చేరాయి. ధర్మవరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ముక్తం ఈశ్వరయ్యతో పాటు నాయకులు మాబువలి, ముక్తం మణిదీప్, నారాయణస్వామి, గోవిందు, వెంకటరాముడులతో పాటు 250 కుటుంబాల వారు వైసిపిలో చేరారు.



పార్టీలోకి చేరిన వారితో 'కేతిరెడ్డి'



రూరల్ స్టేషన్‌లో ఉన్న సీజ్ చేసిన ట్రాక్టర్

కొండను తవ్వి ఎలుకను పట్టారు..!

ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన అధికారులు
అధికార పార్టీ నేతలవైపు కన్నెత్తి చూడని వైనం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణ సమీపంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో అధికార పార్టీ నేతల కనుసన్నుల్లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రజాశక్తి దినపత్రిక రెండు రోజులుగా ప్రత్యేక కథనాలు ప్రచురించడంతో అధికారులు స్పందించారు. అయితే అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు బుధవారం కోటిపి రోడ్డు రైల్వే గేటు వద్ద ఒక ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని, డ్రైవర్ గంగాధరప్ప అలియాస్ గంగప్పపై కేసు నమోదు చేసి రూరల్ స్టేషన్‌కు అప్పగించి చేతులు దులుపుకున్నారు. అయితే ఈ విషయంపై సబ్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తమ వద్ద పూర్తి స్థాయిలో సిబ్బంది లేరని అన్నారు. ఉన్న సిబ్బందితో ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు.

అధికార పార్టీ నేతల జోలికి వెళ్లని అధికారులు

పట్టణ సమీపంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో హిందూపురం మండలం జెడ్ పి టి సి సోదరుని కుమారుడు, అధికార పార్టీ ముఖ్య నేత సోదరుడు కలిసి పదుల సంఖ్యలో ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. దీనిపైన ఎటువంటి చర్యలు తీసుకొని అధికారులు అవసరం కోసం అమాయకులు తీసుకు వెళుతున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసును నమోదు చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పెన్నా నది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్, జిల్లా సెబ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నది పరివాహక గ్రామ రైతులు కోరుతున్నారు.

జనసేనకు ధర్మవరం టికెట్ కేటాయించాలి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 'చిలకం'
ధర్మవరంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ చేపట్టారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల నుంచి అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ధర్మవరంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచకాలను, దౌర్జన్యాలను, దాడులను చూసి చలించిపోయిన తమ అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపక్షాలను కలుపుకుని వైసీఎపీ గద్దెదించాలని కంకణంకట్టుకున్నారన్నారు. అందులో భాగంగానే టీడీపీ, బీజేపీతో పొత్తును ఏర్పాటుచేసుకుని సార్వత్రిక ఎన్నికలలో వైసీపీతో తలపడుతున్నామన్నారు. ధర్మవరంలో తాను సేవ్ ధర్మవరం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారికి అండగా ఉంటున్నామన్నారు. జనసేన పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ధర్మవరం టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలన్నారు. ఈవిషయాన్ని తమ అధినేత పవన్‌కల్యాణ్, చంద్రబాబు, పురందరేశ్వరి దృష్టికితీసుకెళ్తామన్నారు.



ర్యాలీలో పాల్గొన్న 'చిలకం' ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

కొత్తచెరువు రూరల్ : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం మండల పరిధిలోని నారేపల్లి, మైలసముద్రం గ్రామాల్లో తన భర్త పల్లె వెంకట కృష్ణకిషోర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ , టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచి చెన్నరాయుడు, నాయకులు సుధాకర్, సురేష్, లక్ష్మీనారాయణ, రాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మడకశిర :మాజీ ఎమ్మెల్యే ఈరన్న, టిడిపి ఎమ్మెల్యేఅభ్యర్థి సునీల్ కుమార్ బుధవారం మండల పరిధిలోని చందకచెర్ల గ్రామం నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే అది టిడిపితోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, రాష్ట్ర రైతు కార్యదర్శి సురేష్, నాయకులు ఆదినారాయణ, అశ్వర్థప్ప, బొజ్జప్ప, రామాంజనేయులు, మంజునాథ్, కిష్టప్ప, రమేష్, దేవులానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. బుధవారం నగర పంచాయతీ పరిధిలోని 4వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక : రొద్దం మండలం కంబాలపల్లి సర్పంచి మంజు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మండల,పంచాయతీ నాయకులు ఆధ్వర్యంలో వైసీపీ నుండి పలువురు సవితమ్మ సమక్షంలో టీడీపీ లోకి చేరారు. రామాంజనేయులు, ఎం.నాగభూషణ ,డి నాగభూషణ, సి. బాబు, రామలింగ, ఎం పోతన్న, జె.పెద్దన్న, సి.రామలింగ, నాగరాజు, నాగేంద్ర, నవీన్, గంగాధర్, బీరలింగ, నాగరాజు, ఎన్.నారాయణకు సవితమ్మ పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు.అదేవిధంగా నియోజకవర్గం పరిధిలోని 10 ముస్లిం మైనారిటీ కుటుంబాలు వడ్డె సాధికారక రాష్ట్ర డైరెక్టర్ హనుమయ్య,మాజీ ఎంపీపీ సత్యనారాయణ, డి ఎస్ యల్ శీన, వి.శీనా ఆధ్వర్యంలో వైసీపీనుండి టీడీపీ లోకి చేరారు.

రొద్దం : మండలంలోని కొగిర గ్రామం నుండి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. పెనుకొండ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైసిపికి చెందిన 13కుటుంబాలు టిడిపిలో చేరాయి. నాగేంద్ర రావు, వాల్మీకి ప్రతాప్, కురుబమల్లన్న, కురుబరామన్న, కురుబ ఆంజనేయులు, రాఘవేంద్ర, వార్డ్ మెంబర్ ప్రతాప్, కురుబ వెంకట రమణప్ప, వాల్మీకి నరసింహులు, స్వర్ణమ్మ, రమణమ్మ, ఓబులమ్మ, అక్కమ్మ, భాగ్యమ్మ తదితరులు వైసిపిని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

సోమందేపల్లి : మండలంలో వైసీపీకి మంచి పట్టున్న తుంగోడు పంచాయతీలో బుధవారం భారీ సంఖ్యలో టిడిపిలో చేరారు. పంచాయతీ వ్యాప్తంగా 60కు పైగా కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకులు రామిరెడ్డి, అనిల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, డీవీ ఆంజినేయులు, రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామాంజినేయులు, జనసేన నాయకులు మహబూబ్ బాషా, కిష్టప్ప, రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, అనసూయమ్మ, చంద్రమౌళి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తచెరువులో పల్లె సింధూర ప్రచారం



మడకశిరలో టిడిపి ఎన్నికల ప్రచారం



పెనుకొండలో సవితమ్మ ఎన్నికల ప్రచారం

జాతీయ స్థాయిలో 'పాంచజన్య' టీచర్ ప్రతిభ



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న పాంచజన్య శ్రీనివాసులు, తదితరులు

ప్రజాశక్తి-హిందూపురం

సెంట్రల్ సవిల్ సొసైటీ, ఎన్ఐఎస్ఎ సంయుక్తంగా జాతీయ స్థాయిలో ప్రవేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు బోలో ఇంగ్లీష్ కార్యక్రమాన్ని గత నెల నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్ లో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు రజని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈమెఆదివారం డిల్లీలో జాతీయ స్థాయి ఉత్తమ అవార్డును సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ సిఇఒ మిత్ చంద్ర చేతుల మీదుగా అందకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పాంచజన్య పాఠశాలలో పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు రజనిని ఘనంగా సన్మానించారు. అనంతరం పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతు నేషనల్ ఇండిపెడెంట్ స్కూల్స్ అలియన్స్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన బోల్ ఇంగ్లీష్ పరీక్షకు దేశవ్యాప్తంగా 80 పాఠశాలలు, రాష్ట్ర వ్యాప్తంగా 18 పాఠశాలల్లో మొత్తం 9523 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. ఈ పరీక్షలో 1200 పాయింట్లతో రజని ప్రథమ స్థానం నిలిచిందన్నారు. బోలో ఇంగ్లీష్ లో ముఖ్యంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడం అన్నారు. విద్యార్థులతో పాటు వారికి చదువులు చెప్పిన ఉపాధ్యాయులు సైతం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నంద కుమార్, హెచ్ఎం గాయిత్రి, ఎఒ భాస్కర్, సుపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సజావుగా 'పది' పరీక్షలు

కొత్తచెరువు : జిల్లా వ్యాప్తంగా మూడవరోజు పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష సజావుగా నిర్వహించినట్లు డిఇఒ మీనాక్షి తెలిపారు జిల్లావ్యాప్తంగా 115 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించామన్నారు. 22, 546 మందికి గాను 21,952 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా 97.39శాతం హాజరు నమోదయిందన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని బాలికల బాలుర జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తహశీల్దార్ సరస్వతి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో నీరు, విద్యుత్ సౌకర్యంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కడప విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎద్దుల రాఘవరెడ్డి తనిఖీ చేశారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి, చిన్నపల్లి ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహణపై తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రిన్సిపల్ వాసుదేవరెడ్డిని కలిశారు. ఆయన సర్వీసులో అందించిన సేవలను అభినందిస్తూ విద్యాశాఖకు ఇప్పుడు కూడా తమ సలహాలు సూచనలు ఇవ్వాలని ఆర్‌జెడి కోరారు. మాజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు ఎటువంటి అవసరం ఉన్నా తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ర్యాలీ

మడకశిర : మాజీ జెడ్పీటీసీ రామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో అగలి నుండి చందకచర్ల వరకు 500 ద్విచక్ర వాహనాలతో బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, కుంచిటి వక్కలిగా రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవి భూషణ్ పార్లమెంట్ డైరెక్టర్ రవికుమార్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న, వందలాదిమంది తెలుగుదేశం జనసేన, బిజెపికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోహలు నమ్మొద్దు

గాండ్లపెంట : సోషల్ మీడియాలో వైసిపి మీద వస్తున్న అపోహలను నమ్మొద్దని ఆపార్టీ మండల కన్వీనర్ జి రవీంద్ర రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో వైసిపి కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు టిడిపి పార్టీ వెళ్లారని సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారని ఈ అపోహలు నమ్మద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ ఫయాజ్ అలీ, ఎస్‌పి హైదర్, గంగోజమ్మ, లక్ష్మీదేవి, రహమతుల్లా నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పశువుల దాణా విక్రయ కేంద్రం ప్రారంభం

మడకశిర : పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఎల్‌వి దాణా విక్రయ కేంద్రాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణం యజమాని చందకచర్ల అశోక్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరతో దాణా విక్రయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి, జెడ్పీటీసీ సరోజమ్మ మూర్తి, కల్లుమర్రి శ్రీరాములు, మనూరు సర్పంచి తిమ్మారెడ్డి, ఎంపీటీసీ గోపాల్ నాయక్, నాయకులు నారాయణస్వామి, దివాకర్, రాణా ప్రతాప్, నాగభూషణ్ రెడ్డి, నరేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

హిందూపురం : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనాయతుల్లా ఆధ్వర్యంలో బుధవారం ఆయన నివాసం వద్ద పట్టణానికి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికి పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఇనాయతుల్లాకి వివరించారు. ఈ సందర్భంగా ఇనాయతుల్లా మాట్లాడుతు వచ్చే ఎన్నికల్లో టిడిపి, వైసిపి ఏ పార్టీకీ ఓటు వేసిన అది బిజెపికి వేసినట్టే అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని విమర్శించారు.. ఇది ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

ముదిగుబ్బ : మండలంలోని వలిమి చెర్లోపల్లి గ్రామంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ పీవో. సురేష్, ఎన్‌డిఆర్ఆర్ డిగ్రీ కాలేజీకి చెందిన ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం చేశారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తారకేశ్వర్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ముందే చెత్త

మడకశిర : పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల ముందు రోజులకొద్దీ చెత్తా చెదారాన్ని నిల్వ ఉంచడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తాచెదారాన్ని తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. రెండు మూడు రోజుల తర్వాత చెత్తను అక్కడే కాల్చడం వల్ల కాలుష్యం ఏర్పడి విద్యార్థులు శ్వాస కోస సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కళాశాల ముందు ఉన్న చెత్తాచెదారని తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువులోని బీసీ కాలనీ, వేణుగోపాల్ నగర్, కుమ్మర వీధులలో పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే ,వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలను ప్రజలు దూరం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్నను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇన్‌ఛార్జి రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నాగభూషణం, జెడ్పీటీసీ గంగాదేవి, సర్పంచి రాధా నాగరాజు, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షులు షాజహాన్, ఎంపీటీసీ సాంబశివరెడ్డి, రఫీ, వైఎస్ ఎంపీపీ సరళ, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



మహిళకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ వంశీకృష్ణ భార్గవకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నగర పంచాయతీ లోని వార్డులలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిప్పన్న, బాబావలి, ఫక్రుద్దీన్, వెంకటరాముడు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీకి నిధులు ఆపడం అన్యాయం

ప్రజాశక్తి -పెనుకొండ

ఆర్‌డిటికి నిధులు ఆపేయడాన్ని బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండిస్తోందని ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది శివరామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డిఎఒ బాబుకి బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం శివరామకృష్ణ మాట్లాడుతూ ఆర్‌డిటికి నిధులు ఆపేయడం హేయమైన చర్య అన్నారు.ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి సాధించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడైతే విఫలమవుతాయో అప్పుడు పేదల ఆకలి తీర్చడానికి సమాజ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పుట్టుకొస్తాయన్నారు. అలా ఏర్పడ్డ సంస్థే ఆర్డీటీ అన్నారు. అనేక దశాబ్దాలుగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమం కోసం పని చేస్తున్న ఆర్డీటీకి నిధులు రావడాన్ని ఆపడం అన్యాయమన్నారు. ఈ విషయంపై ప్రభుత్వాల్ పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు ఏ వెంకటేషులు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాంపురం రామాంజనేయులు, శెట్టిపల్లి నరసింహులు, అంద్రుస్, ధనుంజయ్, పెనుకొండ బాబు, రామకృష్ణ, రంగేపల్లి కదిరెప్ప తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఎన్నికల నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఎన్నికల నిబంధనలను అధికారులు రాజకీయ నాయకులు తప్పనిసరిగా పాటించాలని ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ రాజకీయ అవగాహనపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పార్టీ కార్యక్రమాలు ర్యాలీలు వాహనాలకు బహిరంగ సభలు సమావేశాలకు ముందస్తుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని రాజకీయ నాయకులకు సూచించారు. ఎన్నికలకు సంబంధించి సమస్యలు ఉల్లంఘనకు పాల్పడితే సమాచారం అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే సందేహాలు, ఫిర్యాదుల కొరకు, స్మార్ట్ ఫోన్లలో సి విజిల్ యాప్‌ను ఎన్నికలసంఘం అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఎన్నికలలో అభ్యర్థులు కచ్చితంగా నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ముకుంద తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన : టిడిపి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు ఎన్నికల అధికారి ఆర్డీవో భాగ్యరేఖకు బుధవారం వినతి అందజేశారు. ఓడిసి మండలంలోని టీ కుంట్లపల్లి గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డితో పాటు గ్రామ వాలంటీర్లు నర్సింహులు, కొమ్ము ఆదెప్ప, వై.సుబ్బరావు ,ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారని ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వైసీపీ శ్రీధర్ రెడ్డి ఇంటి ముందు మా నమ్మకం నువ్వే జగన్ అని బోర్డు ఇంతవరకు తొలగించలేదని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామాంజనేయులు, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మనోహర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు వైవీ మురళీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కంచుకోటను బద్దలు కొడదాం

వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్



సమావేశంలో మాట్లాడుతున్న నవీన్ నిశ్చల్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కంచుకోటగా ఉన్నా హిందూపురం నియోజక వర్గంలో వైసిపి జెండాను ఎగుర వేద్దామని వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో నియోజక వర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నవీన్ నిశ్చల్ తో పాటు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక వేణురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, పార్టీ పరిశీలకులు రాజా రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు గతం నుంచి పార్టీకి కార్యకర్తలు అండగా ఉన్నారని, అయితే నాయకుల మధ్య సమన్వయ లోపం ఉందని అన్నారు. అయితే ఇప్పుడు కలిసి కట్టుగా ఉన్నట్లు నాయకులు చివరి వరకు ఉంటే తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. వైసిపి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ ముందుకు సాగాలని కోరారు. కుల మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపికి ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, దానికి తోడు అబద్ధాలు చెప్పే టిడిపి దానికి వెనుకేసుకొని వచ్చే జనసేనను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. అందరం కలిసిమెలిసి పనిచేస్తే హిందూపురం నియోజకవర్గంతో పాటు పార్లమెంట్ స్థానం కూడా గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు జబివుల్లా, బలరామి రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి హనుమంతరెడ్డి, మండల కన్వీనర్లు రాము, నారాయణ స్వామి, రాజారెడ్డి, ఎంపిపిలు, జెడ్ పిటిసిలతో పాటు ఎ బ్లాక్ అధ్యక్షులు మన్సూర్, బసిరెడ్డి, కలీం, హ్యూమాయూన్, చాంద్ భాష, నాగరాజు, నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మక్బూల్

కదిరి టౌన్ : రంజాన్ పండుగ పురస్కరించుకొని కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లిలో వేమల వారి ఖైరుల్ మస్తాన్ మజీదు కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉపవాస దీక్షల విరమించిన అనంతరం మసీదులో నిర్వహించిన ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పరికి సాదిక్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పాటించండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీవో సిద్ధారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు భవనాల వద్ద పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఉంటే తక్షణమే తొలగించాలన్నారు గ్రామాల్లో ఎన్నికల నిబంధనల గురించి ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సురేందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, అజయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే మైనార్టీల అభివృద్ధి : పల్లె



మైనార్టీ నాయకులతో 'పల్లె'

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

టిడిపి హయాంలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టిడిపి స్థానిక కార్యాలయంలో పుట్టపర్తి, కొత్తచెరువు కు చెందిన పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పల్లెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధిక శాతం ముస్లింలు టిడిపికే మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరులకు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ముస్లిం నాయకులు మాట్లాడుతూ ముస్లింలను చైతన్యపరిచి ఈ ఎన్నికలలో వైసిపికి తగిన బుద్ధి చెప్పడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, జామియా ముతవల్లి మహబూబ్ బాషా, కొత్తచెరువు మాజీ సర్పంచి మాణిక్యం బాబా, జనసేన నాయకుడు అబ్దుల్, మాజీ ముతవల్లీలు బాబావలి, ఖాదర్ భాషా, ఆసిన్ తోపాటు టిడిపి కన్వీనర్ రామాంజనేయులు, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 25 కుటుంబాలు చేరిక : మండల కేంద్రమైన కొత్తచెరువుకు చెందిన 25 కుటుంబాల సభ్యులు టిడిపిలో చేరాయి. బుధవారం నూతన టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ మాజీ మంత్రి పల్లె కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

పుట్టపర్తి రూరల్ : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ పథకాలు అమలులో ఉన్నాయో వాటిని తిరిగి పునరుద్ధరిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి, ఇరగరాజు పల్లి పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్లపల్లి గ్రామస్తులు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కంసల నారాయణస్వామి, వెంకటేష్, శ్యామ్, పృథ్వీరామాంజనేయులు హరి ప్రసాదు, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, ఉపేంద్ర,, బుగ్గపల్లి నాగరాజు, ఓబులేసు, ప్రవీణ్, పెద్దప్పయ్య, రామ సుబ్బారెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడు మృతి

కదిరి టౌన్ : ప్రమాదవశాత్తు యువకుడు రైలు కింద పడి మృతిచెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నంబులపూలకుంట మండలం వంకమద్ది గ్రామానికి చెందిన పవన్ కుమార్ (18) శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఇటీవలే పరీక్షలు రాసి స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. ఈ మేరకు పవన్‌కుమార్ బుధవారం గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళుతున్నాడు. ఈసందర్భంగా ఫోన్లో మాట్లాడుతూ వెళుతుండగా రైలు వస్తున్న విషయాన్ని గమనించలేదు. దీంతో రైలు ఢీకొని పవన్‌కుమార్ మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భారీ చెట్లు నరికివేత



చెట్లును నరికివేసిన దృశ్యం

చిలమత్తూరు : మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కమ్మయ్యగారిపల్లి గ్రామ సమీపంలో కలప అక్రమ రవాణ దారులు ఎలాంటి అనుమతులు లేకుండానే పచ్చని చెట్లను నేలమట్టం చేస్తున్నారు. ఈసందర్భంగా వారు 9 పెద్ద పెద్ద వేపచెట్లను నేలమట్టం చేశారు. అయితే దీని వెనుక అటవీశాఖ అధికారుల హస్తం ఉందని పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి ఆరోపించారు. చెట్లు నరికివేస్తున్న విషయం తెలుసుకొన్న ఆయన బుధవారం ఘటన స్థలాన్ని సందర్శించారు. అప్పటికే దుండగులు చెట్టు కలపను అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ మేరకు బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే ఈ దందా జరుగుతోందని ఆరోపించారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. ఈవిషయంపై హై కోర్టుని ఆశ్రయిస్తానని చెప్పారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అమరాపురం : మండల కేంద్రానికి చెందిన ఓబులేసు(25)అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సారక్క నర్సింహమూర్తి, వైసిపి నాయకులు కాంతరాజు, త్రిలోక్ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హల్కూరు సురేష్ కుమార్, విశ్వనాథ్, ఈశ్వరప్ప, గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ముదిగుబ్బ : ప్రశాంతం వాతారణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ నరసింహుడు కోరారు. మండలంలోని నాగరెడ్డి పల్లి ప్రజలతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఎన్నికల నేపథ్యంలో కక్షలు ప్రతీకారాలకు తావివ్వకుండా స్నేహపూరిత వాతావరణంలో ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సమావేశంలో పట్నం పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ముదిగుబ్బ : మండలంలోని నల్లచెర్లోపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సివి.నారాయణరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్ రెడ్డి, మండల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల జీవితబీమా పోర్టల్ మార్పు

పుట్టపర్తి అర్బన్ : అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాలన్నీ ఇకపై నిధి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో జరుగుతాయని జిల్లా బీమా అధికారి భాస్కర్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే పాలసీదారుల పాలసీ స్వీకరించిన ప్రీమియం లోను పొందిన వివరాలను నిధి పోర్టల్‌కు బదిలీ చేశామన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పాలసీ పొందిన వారు ఆ పోర్టల్‌లో ఉన్న డేటాను పరిశీలించి ధ్రువీకరించుకోవాలని తెలిపారు. ఇందుకు ఏప్రిల్ 30 వరకు అవకాశం ఉందని, అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చని తెలిపారు.

సమన్యాయం పాటించాలి

కదిరి టౌన్ : పట్టణంలోని పురకానియ మదరసా కాంప్లెక్స్ గదులలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ వ్యాపారాలు నిర్వహించు కుంటున్నామని వివిధ రకాల వ్యాపారస్తు లందరికీ ఒకే రకమైన న్యాయం జరగాలని కాంప్లెక్స్‌లో అద్దెకుంటున్న వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదరస కమిటీ సభ్యులు కొందరు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా నిబంధనలు విధిస్తూ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సురకానియ మదరస కాంప్లెక్స్ లో కమిటీ సభ్యులు గదులను అద్దెలకు ఇచ్చే సమయంలో కొన్ని నియమ నిబంధనలతో ఇస్తారని తెలిపారు. అయితే ప్రస్తుతం మదరసా కమిటీలోని కొందరు సభ్యులు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ కాంప్లెక్స్ అద్దె గదులపై రాజకీయ రంగును పులుముతూ కొందరు వ్యాపారస్తులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అద్దెలు చెల్లించడం ఆలస్యమైతే కమిటీ సభ్యులు అద్దెలు చెల్లించని వారిని దగ్గరకు పిలిపించుకొని కారణాలు తెలుసుకొని గదుల అద్దెలను కట్టించుకోవాలన్నారు. అలా కాకుండా షాపు రూములకు తాళాలు వేయడం పద్ధతి కాదన్నారు. మదరసా కాంప్లెక్స్ లో కొందరు చాలాకాలంగా అద్దెలు చెల్లించలేదని అలాంటి వారిని వదిలేసి ఆర్థికంగా చితికిపోయిన వారి పట్ల ఏకపక్ష ధోరణితో వ్యవహరించి మరింత దారుణంగా ప్రవర్తించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పురకానియ మదరసా కాంప్లెక్స్ లోని బాధిత వ్యాపారులు పాల్గొన్నారు.



సమస్యను వివరిస్తున్న వ్యాపారులు

కందికుంట యశోదమ్మ ఎన్నికల ప్రచారం


కదిరి టౌన్ : కదిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కదిరి పట్టణంలోని 10 వ వార్డు నందు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి అమలుచేసే మినిమెనిఫెస్టోలోనీ అంశాలను వివరిస్తూ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోదమ్మ , తదితరులు

ఎన్నికల్లో ఫొటో, వీడియో గ్రాఫర్లకు అవకాశం ఇవ్వండి

ధర్మవరం టౌన్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ఫోటోలు వీడియోలు తీయడానికి తమ అసోసియేషన్‌కు అవకాశం కల్పించాలని ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం. కృష్ణ, కార్యదర్శి ఏవి రమణ, సహకార్యదర్శి ఎస్ షేక్షావలి కోశాధికారి విశ్వనాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డికి వారు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి సహకరిస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారు.



వినతిపత్రం అందజేస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు

ఉపాధ్యాయులపై చర్యలు

కదిరి టౌన్ : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్నారన్న ఆరోపణలతో ఇద్దరు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. పుట్టపర్తి రూరల్ మండలంలోని కంబాల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రామాంజనేయులు, కదిరి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శివప్రసాద్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారుల విచారణలో తేలింది. దీంతో వారిని సస్పెండ్ చేస్తున్నట్టు విద్యాశాఖ అధికారి తెలియజేశారు.